



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 26 డిసెంబర్ 2025


# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్
- అన్ని మతాలకు సమప్రాధాన్యత ఇస్తూ క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేసిన మాజీ సీఎం కేసీఆర్
- క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

అన్ని మతాలకు సమప్రాధాన్యత ఇస్తూ క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అహ్మదీపూర్ గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీస్తు బోదనలకు అనుగుణంగా ప్రజలు అందరు శాంతి మార్గంలో నడవాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు అందరు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాలకు సమప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి కోరారు. చర్చిలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు .అందరూ సర్వ మతాల ప్రజలు ఆరోగ్యం గా ఉండేలా ప్రార్ధనలు చేయాలని ఈ సందర్భంగా కాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్ది రాజిరెడ్డి, సర్పంచ్ బ్యాగారి ప్రబకార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఫాస్టర్ టైటాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, స్వామి, రాములు , పోచయ్య తదితరులు ఉన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గురువారం రోజున మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముందుగా అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటున్నారని చెప్పారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారని అన్నారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని చెప్పారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలనీ కోరారు. కెసిఆర్ గత ప్రభుత్వంలో క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల పాటు సెలవులు ఇచ్చారని గుర్తు చేశారు. కెసిఆర్ అన్ని మతాలను గౌరవించారన్నారు. క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరెలు, రంజన్ తోఫా ను కెసిఆర్ అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ కిట్టు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా చర్యలు కలెక్టర్

- నిరంతర తనిఖీలతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు
- శంకరంపేట ఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలనలో కలెక్టర్ వెల్లడి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిరంతర తనిఖీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2 లో..

# క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సంగారెడ్డి చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని పలు చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మొదటగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఆసుపత్రి సిబ్బంది, పేషంట్ల సమక్షం లో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంగారెడ్డి లోని మెథడిస్ట్ చర్చ్, సి ఎస్ ఐ చర్చ్, రాక్ చర్చ్, హెూసన్న చర్చ్, సౌందర్య సీయోను చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చర్చి లలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం మత పెద్దలు, పాస్టర్ లతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. చర్చి పెద్దలు నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించారు. ..ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సౌహార్ధతకు ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ , క్రిస్టియన్ కోఆర్డినేటర్ మధు, నాయకులు కూన సంతోష్, చర్చి ప్రతినిధులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి పురస్కరించుకొని గజ్వేల్ పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన గజ్వేల్ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, సీనియర్ నాయకులు యేల్లు రాం రెడ్డి, ఉప్పల మధు హాజరై మాట్లాడుతూ... భారత ప్రజాస్వామ్య రూపురేఖలను తన మాటలతో, అత్యున్నత నడవడికతో తీర్చిదిద్దిన మహోన్నత రాజనీతిజ్ఞుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లేది 'సంవాదం'తోనే కానీ 'వివాదం'తో కాదని, ప్రభుత్వాలు వస్తాయి, పోతాయి కానీ దేశం మాత్రం శాశ్వతంగా నిలిచి ఉండాలని ఆయన బలంగా నమ్మారు. రాజకీయం అంటే అధికారం కోసం చేసే పరుగు పందెం కాదు, అదొక సేవా యజ్ఞం అని చాటిచెప్పారు. రాజకీయాల్లో ఆయన పాటించిన హుందాతనం, అందరినీ కలుపుకుపోయే తత్వం, 'దేశమే ప్రథమం' అనే ఆయన సిద్ధాంతం భావితరాలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం! అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి మర్కంటి ఎగొండ, జిల్లా మహిళా మోర్చా అలేటి సుమతి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు మదుగురి నరసింహ ముదిరాజ్, సందీప్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వద్దేపల్లి ప్రసాద్, నీరజ, కార్యదర్శి కాసమైన సందీప్ కుమార్, కార్యవర్గ సభ్యులు నాగులపల్లి పవన్ శివలింగ బాలరాజు, కాసమైన రమేష్, పట్టణ బిజెపి సీనియర్ నాయకులు మంద వెంకట్, బి వేణుగోపాల్ రాజ్, గజ్వేల్ పట్టణ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మంతూరు మమత కార్యదర్శి సరిత, స్వరాజ్యలక్ష్మి, భక్తమల, గజ్వేల్ సోషల్ మీడియా కో కన్వీనర్ సందిరి రాజు, బూత్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, గడియారం రాజేశ్వరి చారి రేవంతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మాజీ మంత్రి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



చిల్లర మాటలు మాని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.జిల్లా కేంద్రంలోని నాసార్ పుర పిల్టర్ బెడ్ వద్ద గల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో గురువారం రోజున ఆయన బ్లాంకెట్స్ పంపిణి చేశారు.అనంతరం విద్యార్థులకు పెట్టే గ్రుడ్లు, బియ్యం ను పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో పాత బియ్యం ఇచ్చామని అన్నారు.అన్నం మెత్తగా ముద్దలుగా అవుతుందని విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మండి పడ్డారు. పిల్లలు చలికి ఇబ్బంది పడరాదనే బ్లాంకెట్స్ పంపిణీ చేశామన్నారు.5నెలల నుండి విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు రావడం లేదన్నారు.విద్యాశాఖ మంత్రి గా రేవంత్ రెడ్డి ఉండి కూడా అనాధ పిల్లల కు అన్నం పెట్టక పోవడం దారుణమని అన్నారు.తెలంగాణ తెచ్చిన పోరాట యోధుడు కెసిఆర్ అంటూ గుర్తు చేశారు. కెసిఆర్ లేకుంటే తెలంగాణ లేదన్నారు. రాష్ట్ర సాధకుడు కెసిఆర్.. వీధి రౌడీ లాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20శాతం కమిషన్ ఇచ్చే వాళ్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు తప్ప, కమిషన్ ఇవ్వని వాటికి డబ్బులు ఇవ్వడం లేదన్నారు.

# మనస్మృతి గ్రంథాల దహనం

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



వేల సంవత్సరాలుగా బహుజనులందరినీ సమాజం మనుషులుగా గుర్తించలేదని కేవలం కొన్ని కులాలు మాత్రమే విద్యకు, సౌకర్యాలు అనుభవించాయని దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ పోలీట్ బ్యూరో సభ్యులు నాయకులు మైస రాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 సంవత్సరంలో డిసెంబర్ 25 రోజున మనస్మృతి గ్రంథాన్ని తగలబెట్టారని సమాజంలో వివక్ష అనిచివేత లకు మనస్మృతి గ్రంథమే కారణమని తెలిపారని అన్నారు. ఆనాడు ప్రజలపై చట్టం లాగా రుద్ది బలవంతంగా క్రింది కులాలన్నింటినీ విద్యా ఉపాధికి దూరం చేసి ఉన్నత కులాలకు బానిసలుగా మార్చారని అన్నారు. కొన్ని వేల సంవత్సరాలుగా అమలు చేయడంతో కట్టుబాట్లు సాంప్రదాయాలు పేరుతో క్రింది కులాలను హింసించడం జరిగిందని అన్నారు. నేటికీ అంటరానితనం వివక్షత అనిచివేత కొనసాగుతున్నాయని అన్నారు. కేవలం బ్రాహ్మణులకు, వైశ్యులకు, క్షత్రియులకు మాత్రమే సంపదలు, ఆస్తులు, విజ్ఞానం ఉండాలని ఇతర బహుజనులకు కులాల వారికి, మహిళలకు ఆస్తులు సంపద విజ్ఞానం ఉండకూడదని మనుధర్మ శాస్త్రం తెలుపుతుందని అన్నారు. పురుషులకు మహిళలు బానిసలాగా సేవ చేసుకుంటూ మాత్రమే ఉండాలని మనస్మృతి గ్రంథం తెలుపుతుందని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అటువంటి పాలన అమలు చేయాలని చట్టాల్లో మార్పులు చేసుకుంటూ వస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలను వివక్షగా పాటించే సనాతన, మనుధర్మాలను వ్యతిరేకించాలని అంటరానితనం వివక్షత కు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ సంఘం సంఘం నాయకులు అటుకూరి రాములు, స్వామి, పంబాల ఎల్లయ్య కృష్ణ మాల మహానాడు యువజన రాష్ట్ర అధ్యక్షులు నీరుడి స్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొన్నాల కుమార్ ప్రవీణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా చర్యలు కలెక్టర్

తెలిపారు.గురువారం కలెక్టర్ శంకరంపేట ఆర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలను మెరుగుపరచడం మరియు సిబ్బంది జవాబుదారీతనం పెంచడం ఈ సందర్శనల ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు.....

**ముద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని నర్సాయ పల్లి గ్రామంలో క్రిస్టియన్ సోదరులు బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పవిత్ర మాసంలో ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది క్రిస్టియన్లు ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఏసుప్రభు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారని అన్నారు. ప్రేమ భావాన్ని సేవా తత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని అన్నారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్ క్రిస్టియన్ సోదరులు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు రాగుల బాల్ నరసయ్య, పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు ను కలిసిన ఆకుల భద్రప్ప.....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



కుకునూరుపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆకుల భద్రప్ప గురువారం మాజీమంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆకుల భద్రపకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి.తిప్పారం గ్రామాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాం, గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**




మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రమైన న్యాల్కల్ లో అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి బీజేపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ దేశానికి వాజ్ పేయి చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు వాజ్‌పేయి సొంతమని , అజాత శత్రువుగా పేరు గడించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భీం యాదవ్, మండల ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈరన్న పాటీల్, వీరా రెడ్డి, సంజీవ్ రావ్ పాటీల్, దిలీప్ రావ్ పాటీల్, అశోక్ లు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్-తాండుర్ రోడ్డును మరమ్మతు చేయాలి

## - మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



గుంతలు పడి అస్తవ్యస్తంగా మారిన జహీరాబాద్ నుండి తాండూర్ వైపు గల బీటీ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని జహీరాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధ్వంసమైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావ్,మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో కర్ణాటక బార్డర్ బోనస్పూర్ వరకు రోడ్డు మరమ్మతులకై నిధులు మంజూరు జరిగిన పనులను ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగే ఈ రోడ్డుపై అడుగడుగున గుంతలు పడడంతో తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎంతోమంది ఈ రోడ్డుపై ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేఖాపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ శంషోద్దీన్,రేషన్ డీలర్స్ అసోసియేషన్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు గడ్డమీది విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు జగదీశ్వర్,చిన్నా రెడ్డి, నాయకులు సైఫోద్దీన్,మహమ్మద్ జాహిద్,మహమ్మద్ పాష,సదర్ మైబ్ పాష,ఇసాక్,షాబొద్దీన్,పాష,నారాయణ్ గౌడ్,ఖుర్షిద్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగోపులారంలో మహిళలకు చీరల పంపిణీ

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో పంపిణీ చేసిన వారికి కాకుండా మిగిలిన వారికి ఇందిరా మహిళా శక్తి చీరలడిను గురువారం గ్రామ సర్పంచ్ బుడ్డ మల్లేశం, మాజీ ఎంపీటీసీ బుర్కలపాండు లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవిత స్థాయిని మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బుర్కల లలిత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్కల రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు. ఈరోజు రామచంద్రపురం డివిషన్లో ఉన్న పలు చర్చి లలో,భారతి నగర్ డివిజన్ లో పలు చర్చి లలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తనవంతు చిరుకనుకగా కేక్ లు తీసికెళ్ళి అక్కడ చర్చి లలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలో చేసి పాస్టర్లతో,క్రైస్తవ సోదరి,సోదరీమణులతో,పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.

# మాజీ ప్రధాని వాజ్ పేయి కి నాయకుల నివాళి

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాజపేయి దేశానికి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమణ సింగ్, నాయకులు అశోక్ కుమార్, ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ,రాజు, దేవేందర్, వెంకటేష్ ,మహేష్ యాదవ్, శ్రీనివాస్ ,మహేష్, ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుడి కుంట చెరువును పరిశీలించిన మాజీ కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్**



:గ్రేటర్ బొల్లారం మున్సిపల్ పరిధిలోని కుడికుంట చెరువును స్థానిక గ్రేటర్ ప్రజలతో ,మాజీ ప్రజాప్రతినిధులతో మాజీ కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి పరిశీలించారు. కాలుష్య వ్యర్థ జలాలు చెరువులోకి పైప్లైన్ ద్వారా ప్రవహిస్తున్న తీరును కాంట్రాక్టర్ తో పర్యవేక్షించారు. పైప్లైన్ దామర చెరువు వరకు నిర్మించాలని కాంట్రాక్టర్కు సూచించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, కొత్వాల్ రాజిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు గోవింద్ రెడ్డి, పి. లక్ష్మారెడ్డి, భరత్ చారి, స్థానిక నాయకులు, స్థానికులు, కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసి కొలన్ బాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

గ్రేటర్ బొల్లారం మున్సిపల్ పరిధిలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసి బాల్ రెడ్డి బొల్లారం గ్రేటర్ లోని బేరక చర్చ్ ప్రార్ధన మందిరాలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని పాస్టర్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి ప్రేమ సహనం ఏసుక్రీస్తు మానవాళికి బోధించారని ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు జీవిత చరిత్రపై చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాస్టర్లు, క్రైస్తవ మహిళలు, చిన్నారులు, స్థానికులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ లేక మురికినీరురోడ్ల పక్కన చెత్తకుప్పల

**కొండాపూర్ మేజర్ న్యూస్**



మండలంలోని మల్కాపూర్ మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పరిస్థితులు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.మల్కాపూర్ చింతల నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా చెత్తకుప్పలు పేరుకుపోయి, గ్రామంలోకి అడుగుపెట్టే ప్రతి ఒక్కరికీ చెత్త కుప్పల దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రణాళికలేని అభివృద్ధి కనిపించని డ్రైనేజీముందస్తు ప్రణాళికలు లేకుండా గృహ నిర్మాణాలు సాగడం వల్లగ్రామంలో డ్రైనేజీ వ్యవస్థనే లేకుండా పోయింది.దీంతో మురికినీరు రోడ్లపైనే నిలిచిపోతూ ప్రజలకు నిత్య సమస్యగా మారింది. దుర్గంధంతో పాటు దోమల బెడదచెత్తతో కలిసిన మురికినీరు దుర్గంధాన్ని వ్యాప్తి చేస్తోంది.దోమల విపరీత పెరుగుదలతోడెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు పెరిగిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలు పెరిగినా మౌలిక వసతులు కరవుగ్రామ జనాభా పెరిగి కొత్త కాలనీలు ఏర్పడుతున్నా డ్రైనేజీ లేదుచెత్త సేకరణ సక్రమం కాదు రోడ్లు సరిగా లేవుఅని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నడవలేని పరిస్థితివర్షం పడితే రోడ్లు గుంతల మయంగా మారివాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని ప్రాంతాల్లో రాకపోకలే నిలిచిపోతున్నాయి. సమగ్ర ప్రణాళిక కోరుతున్న ప్రజలు గ్రామం ఆదర్శంగా మారాలంటే శాస్త్రీయ డ్రైనేజీ వ్యవస్థ ప్రతిరోజూ చెత్త సేకరణ సిబ్బంది పెంపు నాణ్యమైన రోడ్ల నిర్మాణం తక్షణమే అమలు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కత్తి పోట్లతో తల్లి, కుమారుడి హత్య

## - మరో వ్యక్తి తీవ్ర రక్తపు గాయాలు

## - తెల్లాపూర్ జ్యోతి రావు పూలే కాలనీలో ఘటన

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**






కత్తి పోట్లతో తల్లి, కుమారుడు అనుమానస్పదంగా హత్య కాగా, మరో వ్యక్తి రక్తపు మడుగులతో ఆస్పత్రిలో చేరిన సంఘటన గురువారం సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రాథమికంగా తెలిసిన వివరాల ప్రకారం... నారాయణపేట జిల్లా కర్నీకి చెందిన శివ, వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన మహిళ చంద్రకళ(30), ఆమె కుమారుడు రేవంత్(14)ను తీసుకొని తెల్లాపూర్ జ్యోతి రావు పూలే కాలనీలో నాలుగు రోజుల క్రితం వచ్చి నివాసం ఉంటున్నాడు. శివ క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఆయితే ఇంట్లో అలికిడి లేకపోవడంతో చుట్టుపక్కల వారు చూసేసరికి తల్లి చంద్రకళ, అమె కుమారుడు రేవంత్ లు హత్యకు గురయ్యారు. శివ అనే వ్యక్తి తీవ్రంగా రక్తపు మడుగులో గాయపడ్డాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శివను స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్య వివాహేతర సంబంధం నేపథ్యంలో జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



ఏసు క్రీస్తు జన్మదినం (క్రిస్మస్) పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ నియోజక వర్గంలోని పలు చర్చీలలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు చర్చిలలో మెథడిస్ట్ చర్చ్, సి ఎస్ ఐ చర్చ్, హొసన్న చర్చ్, సౌందర్య సీయోను చర్చీలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మత పెద్దలు, పాస్టర్ లతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సౌహార్దతకు ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చర్చి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి మహిళా మృతి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

బైక్ అదుపు తప్పి ఓ మహిళా మృతి చెందిన సంఘటన అత్నూర్ - న్యాల్కల్ గ్రామాల శివారులో గురువారం నాడు చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన అనిత తన భావ కొడుకుతో కలిసి రాయికోడ్ మండలంలోని హుల్గెర గ్రామంలో పని నిమిత్తం బైక్ పై వెళ్తున్న క్రమంలో మార్గమధ్యమైన న్యాల్కల్ మండలం అత్నూర్- న్యాల్కల్ గ్రామాల శివారు వద్దకు రాగానే బైక్ అదుపు తప్పింది. దీంతో బైక్ పై వెనుక కూర్చొన్న అనిత (40)కు తీవ్ర గాయాలు కావడంతో బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రాయిపల్లి గ్రామ చర్చిలో క్రైస్తవులు ఏసు క్రీస్తు (ప్రభువు) జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని యువతకు క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, వివిధ క్రీడలను నిర్వహించారు. క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. గ్రామంలో చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొని ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ ఆరాధన చేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గ్రామంలో ఒకరినొకరు పలుకరిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ. నిరంజన్, శాంతికుమార్, సామెల్, జెండార్, నాగరాజు, దానేల్, ఆనంద్, ఎం. దినకార్ యవనస్తులు, క్రైస్తవులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామాన్ని సుందర వందనంగా చేస్తా.



సదాశివపేట మండలంలోని సూరారం గ్రామ సర్పంచుగా ముగ్ధం పటేల్, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ముగ్ధం పటేల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై పోరాడుతానని, గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అహ్మద్, వార్డ్ మెంబర్లు తయభా, ఇలియాస్, శ్రావణ్ గౌడ్, టేకోరి లక్ష్మయ్య, సురేష్, జగదీశ్వరి, మన్నే లక్ష్మి,గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# మహ్మదాపూర్ గ్రామ యువకులకు వాలీబాల్ కిట్ అందజేత

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మహమ్మదాపూర్ గ్రామ యువకులకు గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ వారి సొంత డబ్బుతో వాలీబాల్ కిట్ బహుకరించారు చిన్నారులు యువకులు క్రీడారంగంలో ముందుండాలని వారు పిలుపునిచ్చారు ఈయొక్క కార్యక్రమంలో సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దుర్గన్న, నాగు పాటిల్, మహేష్, సంగు స్వామి, జూనియర్ అసిస్టెంట్ అశోక్, నాగు స్వామి, మెంబర్ సిద్దు, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు

# సీఎస్ఈలో సిరువోరు వాహినికి పీహెచ్.డీ.



**పటాన్ చెరు మేజర్ న్యూస్.**

..హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని సిరువోరు వాహిని డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డీప్ న్యూరల్ నెట్ వర్క్ ఉపయోగించి క్లౌడ్ కంప్యూటింగ్ లో ఆప్టిమైజ్డ్ షెడ్యూలింగ్ కోసం ఇంటెలిజెంట్ లోడ్ బ్యాలెన్సింగ్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.పెద్దయెత్తున క్లౌడ్ వాతావరణంలో డైనమిక్ పనిభారాలను నిర్వహించడంలో కీలకమైన సవాళ్లను ఈ అధ్యయనం ద్వారా డాక్టర్ వాహిని పరిష్కరించినట్టు తెలిపారు. డీప్ లెర్నింగ్, రీఇన్ఫోర్స్మెంట్ పద్ధతులను ఉపయోగించి మూడు స్థాయిల తెలివైన లోడ్ బ్యాలెన్సింగ్ ఫ్రేమ్ వర్కును ప్రతిపాదించడం ద్వారా, పనిభార అంచనా, వనరుల వినియోగం, శక్తి సామర్థ్యం, సేవ యొక్క నాణ్యతను పెంచుతుందని వివరించారు. క్లౌడ్ సిమ్ ని ఉపయోగించే విస్తృతమైన అనుకరణలు ప్రతిస్పందన సమయం, శక్తి వినియోగం పనిభారంలో ఇప్పటికే ఉన్న విధానాల కంటే గణనీయమైన మెరుగుదలలను ప్రదర్శిస్తాయన్నారు.డాక్టర్ వాహిని సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జనవరి 4న పటాన్చెరులో ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు మేజర్ న్యూస్**





పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా జనవరి 4వ తేదీన జిఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి తరం యువతను ప్రోత్సహించేలా ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో వ్యాయామంపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. యువత పెడదారి పట్టకుండా క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో మొట్టమొదటిసారి జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఉపేందర్, లియకత్, పృథ్వీరాజ్, శివారెడ్డి, వెంకటేష్, నిర్వాహకులు షకీల్, ఒమర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకున్న సర్పంచ్

**మునిపల్లి మునిపల్లి**



: మండల పరిధిలోని మల్లికార్జున్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బేగరి మల్లేశం సర్పంచ్ ఎన్నికల ముందు తాను గెలిస్తే గ్రామ శివారులో గల వాసల్ ఖాసాయబ్ దర్గాలో ప్రత్యేక చేస్తానని మొక్కుకున్నాడు. ఈ మేరకు బేగరి మల్లేశం మల్లికార్జున్ పల్లి సర్పంచ్ గా గెలుపొందడంతో గురువారం ఆ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, నాయకులు కార్తీక్, పాండు, బుచ్చయ్య, బుచ్చన్న, బక్కన్న, విష్ణు, వజీర్, లక్ష్మణ్, సురేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



ఏసు క్రీస్తు జన్మదినం (క్రిస్మస్) పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు చర్చీలలో నిర్వహించిన వేడుకల్లో మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తమ్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన పలు చర్చీలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత పెద్దలు, పాస్టర్ లతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అంతకుముందు చర్చి పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రేమ, శాంతి, సౌహార్ద్రతకు ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరు ఐక్యతతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ పండుగ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ క్రిష్ణా రెడ్డి, సి.యం. మాణిక్ రెడ్డి, శుక్లవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, పాస్టర్ మోజెస్, యం.లక్ష్మప్ప, ఎన్.చెంద్రయ్య, యస్.మల్కయ్య, యస్. రాములు, యం.సురేష్, శ్రీధర్, బి.రమేష్, మశ్చేందర్, యస్.సురేష్, కె.లక్ష్మప్ప, ఎన్.రవి, ఎన్.అశోక్, దేవదాస్, సురేందర్, రాజు, కిష్టయ్య తదితరులు

# వివిధ చర్చిలను సందర్శించిన ఎం డి ఆర్ ఫౌండేషన్ కోఫౌండర్, మాద్రి పృథ్వీరాజ్

**పటాన్ చెరు మేజర్ న్యూస్....**



క్రిస్మస్ పండుగ సందర్భంగా యేసు ప్రభువుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రాంత ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని దైవ కృప కోరారు. చర్చిలలో స్వయంగా పాస్టర్లకు కేకులు అందజేసి, కేక్ కట్ చేసి క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేశారు. అలాగే క్రిస్మస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. చర్చ్ పాస్టర్లు, నిర్వాహకులు, క్రైస్తవ సోదర సోదరీమణులతో ఆత్మీయంగా మమేకమై క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రేమ, కరుణ, త్యాగం, ఐక్యత వంటి క్రిస్మస్ సందేశాలు సమాజంలో మరింత బలపడాలని, అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి శాంతియుతంగా జీవించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు మాద్రి పృథ్వీరాజ్ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని దీవించారు.






# కుకునూరుపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

**- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**
**- కుకునూరుపల్లి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఆకుల భద్రప్ప ఏకగ్రీవం**
**- సర్పంచులందరూ గ్రామాల అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలి**



గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుకునూరుపల్లి మండలంలోని సర్పంచులు అందరీ ఆమోదంతో కుకునూరుపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఆకుల భద్రప్ప, ఉపాధ్యక్షుడు మల్లం కనకవ్వ ఐలయ్య, కన్యమైన సంపత్, ప్రధాన కార్యదర్శి బూడిద రమేష్ గౌడ్, కార్యదర్శి దమ్మక్కపల్లి కరుణాకర్, క్యాషియర్ బురుగు మధుమోహన్, కార్యదర్శి తూం శ్రీకాంత్, సలహాదారులు సోమీ రేణుక భగవంతు, ప్రచార కార్యదర్శి సున్నం సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా రెడ్డమైన రాధిక, బచ్చలి శ్రీలత మహిపాల్, పిట్ల మంజుల రాములు దబ్బుట భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుక్కునూరుపల్లి మండలంలోని సర్పంచులందరూ గ్రామాల అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. గ్రామానికి ఆదర్శంగా ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుతూ గ్రామాల అభివృద్ధిలో పోటీ పడుతూ అభివృద్ధి చేయాలని ఆదర్శ గ్రామాలుగా గ్రామాలను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోలా, సద్గుణ రవి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు,మాజీ సర్పంచ్ కనకయ్య, కోల శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగరాజు, ఉప సర్పంచ్లు నాయకులు అహ్మద్, గణేష్, స్వామి కర్ణాకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**




గజ్వేల్ పట్టణంలోని లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కళ్యాణ్ కార్ నర్సింగ్ రావు కేక్ కట్ చేసి వారితో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ సమాన దృష్టితో రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించడమే కాకుండా పేద ప్రజలకు ప్రభుత్వం నుండి కానుకలను అందించినటువంటి ఏకైక నాయకుడు కెసిఆర్ అని అన్నారు. మతం కన్నా మానవత్వం గొప్పదని నిరూపించిన అటువంటి మహనీయుడు యేసు ప్రభువు అని అన్నారు. యేసు ప్రభువు దీవెనలు తెలంగాణ ప్రజల అందరిపై ఉండాలని అలాగే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని మరొకసారి ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్లుగా బి ఎస్ రూబేను, బి జేమ్స్ ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి కరీం, గౌరవ అధ్యక్షులు ఎస్కే ఫరీద్, ఉపాధ్యక్షులు పి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎండి సూరజ్, ప్రసార కార్యదర్శి కే సందీప్, ఆర్గనైజ్ సెక్రెటరీ కళ్యాణ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# రెండో రోజు ద్విగుణీకృతంగా ఉత్సవాలు

**మర్కూక్ మేజర్ న్యూస్ :**

మండలంలోనిపాండురంగా ఆశ్రమంలో శతకోటి హ రే రామ నామ జప యజ్ఞంలో రెండో రోజు గురువారం కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి.




భగవత్సేవా సమాజం శాఖలుజగదేవపూర్ ప్రజ్ఞాపూర్ దౌలాపూర్ పీర్లపల్లి మునిగడప తిమ్మాపూర్ తిరుమలాపూర్ బేగంపేట గంధమల్ల రేణిగుంట మొదలగు శాఖలకు చెందిన భక్తజనం పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా ఈ క్రతువులో పాల్గొన్నారు. భగవత్ సేవ సమాజం జగదేకపూర్ శాఖ భక్తులు ప్రత్యేక వాహన శ్రేణిలో యజ్ఞ ప్రత్యేక గీత జయ జయ ద్వానాల మధ్య సంప్రదాయ దుస్తుల్లో ఆశ్రమానికి విచ్చేశారు. నామ జప భక్తులంతా హరే రామ మహా మంత్రాన్ని ఆలపిస్తూ జపిస్తూ సేవిస్తూ నృత్యిస్తూ తననేత్వంలో తరించారు. . వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు పాండురంగ ఆశ్రమంలో చక్కని భోజన ప్రసాద వసతి ఏర్పాటు చేశారు.

# గజ్వేల్ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ కి జన్మదిన శుభాకాంక్షలు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు సుభాష్ చంద్రబోస్ ని కలిసి వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్సింలు మాట్లాడుతూ, సుభాష్ చంద్రబోస్ కౌన్సిలర్గా ఉన్న సమయంలో ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే సుభాష్ చంద్రబోస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అభిమానులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గజ్వేల్ మాజీ సర్పంచ్ పోగుల కిష్టయ్య మరణం తీరని లోటు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



గజ్వేల్ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు పోగుల కిష్టయ్య మరణవార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది అని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ గ్రామ సర్పంచ్గా ఆయన అందించిన సేవలు మరువలేనివని, ప్రజలతో మమేకమై, నిరంతరం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నిబద్ధత కలిగిన నాయకుడని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు . ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్లు బొగ్గుల చందు, రహీం, పద్మశాలి సంఘం అధ్యక్షులు, యువజన సంఘం నాయకులు ప్రేమ కుమార్, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

బెజ్జంకి సర్పంచ్ గా ఎన్నికైన బొల్లం శ్రీధర్(పెద్దన్న),ఉప సర్పంచ్ దూమల మహేష్,వార్డు సభ్యులను గురువారం స్వధర్మ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా న్యాయవాది లింగాల సురేష్ వారికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని బహుకరించారు.నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని,ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

# మానవత్వం చూపిన మిత్ర బృందం

- తెలంగాణ టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగదు, నిత్యావసర సరుకులు పంపిణీ
- అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి ఆసరాగా నిలిచిన తోటి స్నేహితులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల అనా రోగ్యంతో కన్నుమూసిన తమ సహచర మిత్రుడు కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు ఈ మిత్ర బృం దం. వివరాలిలా ఉన్నాయి. మల్కాజి గిరికి చెందిన దివ్యాంగుడు, టీవీ టెక్నీషియన్ శ్రీనివాస్ అనారోగ్య కారణంతో ఇటీవల మృతి చెందాడు. తెలంగాణ టీవీ టెక్నీషియ న్ అసోసియేషన్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో గురువారం అసోసియేషన్ సభ్యులు మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిం చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మిత్రులు అందరూ కలిసి, మృతుడు కు టుంబానికి రూ 21500 నగదు, 2 నెలలకు సరిపోయే నిత్యా వసర సరుకులు క్వింటాన్నర బియ్యం అంద జేశారు. తమ మిత్రుడు కుటుంబానికి తాము ఎల్ల వేళలా అండగా ఉంటామని ఈ సంద ర్భంగా వారు భరోసానిచ్చారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ టీవీ టెక్నీషియన్ అసో సియేషన్ మల్కాజిగిరి సభ్యులు అర్జున్, బాబన్న, అనిల్, రాము, నాగరాజు, కుమార్, భాస్కర్, మోహన్ లాల్ , యాపురం శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్ రావు, వేణుగోపాల్, మహే ష్, ఎస్ కె జావేద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్‌పై ప్రిన్సిపాల్ దాడిని ఖండిస్తున్నాం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జయసూర్య పొట్టి శ్రీరాములు ప్రభుత్వ హోమియోపతిక్ వైద్య కళాశాలలో , సీనియర్ ప్రొఫెసర్ డా.జి.శ్రీనివాసులు పై ప్రిన్సిపాల్ డా. ఎన్.లింగరాజు అమానుషంగా దాడి చెయ్యడం కలకలం రేపింది. ఈ ఘటన బుధవారం రామంతపూర్ లో ఉన్న కళాశాల ఆవరణలో సాయంత్రం చోటు చేసుకుంది. పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం సమయంలో అందరిముందు ప్రిన్సిపాల్ ఛాంబర్లోనే జరగడం అందరికీ ఆశ్చర్యాన్ని , బాధను కలిగించింది. ఇది అనైతిక చర్యగా, దారుణమైన హింస గా పేర్కొంటూ, బాధ్యతాయుత పదవిలో ఉండి సహోద్యోగి పై దాడి సహించరాది.ఇలాంటి ఘటనలు మళ్లీ భవిష్యత్ లో పునరావృతం కాకుండా బాధ్యుడి పై కఠినమైన క్రమశిక్షణా చర్య తీసుకోవాలని ' అలమ్ని అసోసియేషన్ 'తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని సభ్యులు తెలిపారు.

## ఆకట్టుకున్న మువ్వల సందడి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : శ్రీమయూరి నృత్యాలయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి మువ్వల సందడి పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ జర్నలిస్ట్ శంకర్ నారాయణ, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామదాస్ తేజావత్ , సినీ నటుడు మాణిక్ రావు, సినీ నటుడు రమాకాంత్ పాల్గొని జ్యోతి ప్రచారం చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మయూరి నృత్యలయ సంస్థ 2009లో ప్రారంభించి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ కళలు కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పేరం భావన, అక్షిత సాయి, రుక్మిణి మాధవితో పాటు పలువురు కళాకారులు ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ప్రేమతత్వంతో విశ్వమానవాళి ప్రజల జీవితాలలో వెలుగులు పంచిన కరుణామయుడు యేసుక్రీస్తు : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రపంచానికి ప్రేమ, శాంతి సందేశాన్ని బోధించిన క్రీస్తు మార్గము అందరికీ అనుసరణీయమని పీసీసీ సభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. లోకరక్షకుడు యేసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని బాలానగర్ లోని చర్చ్ ఆఫ్ క్రీస్ట్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం గారు హాజరై చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పాస్టర్ చిన్న రాజు స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. బేగంపేట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హస్సీ టోచర్ నివాసానికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పరమ పవిత్రమైన యేసు క్రీస్తు ఈ భూమిపై అవతరించిన రోజు క్రిస్మస్ అని, సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి నిస్వార్థంగా సేవ చేయడం, మనకు కీడు చేసిన వారినీ క్షమించే మహోన్నత గుణం ఆయన జీవితం నుండి మనం నేర్చుకోవాల్సిన సత్యాలు అని అన్నారు. యేసు క్రీస్తు ఆశీస్సులు అందరిపైనా ఉంటూ ప్రపంచ శాంతి దూత అయినా జీసస్ విశ్వ మానవాళికి శ్రేయస్సుకు కృషి చేస్తారన్నారు. భారతదేశం భిన్న మతాల, కులాల, సమూహామని మన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను గౌరవించడం మానవత్వమని అందరం కలసి మెలసి జీవించాలని ఒకరి కష్ట సుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలని ప్రేమను పంచమని ఏసుక్రీస్తు మానవాళికి బోధించారని బైబిల్ ప్రపంచానికి శాంతి సందేశం అందిస్తుందన్నారు. సర్వమత ఐక్యతతో అందరం కలిసి మెలిసి ముందుకు సాగాలని, మతసామరస్యమే మన బలం అన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమన్నారు. అన్ని మతాల ఐక్యత, సామాజిక సౌహార్దాన్నిపెంపొందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజలందరి శ్రేయస్సు, సమాన అభివృద్ధే మా ప్రజా ప్రభుత్వ నిరంతర సంకల్పం అన్నారు. క్రీస్తు చూపిన శాంతి మార్గంలో పయనిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆనందం, ఆరోగ్యం సుఖశాంతులతో వర్ధిల్లి, ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, బేగంపేట్ రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మాట్టే ప్రసన్న కుమార్, హేమంత్, మహేందర్, శేఖర్ గజానంద్, అరుణ్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బాల, యువ నాయకులు భరత్, జెల్ల శివ, పర్వేజ్, భరత్ వంశీ, చంద్రకళ, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## రంజింపజేసిన నాటక ప్రదర్శన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : రసరంజని ఆధ్వర్యంలో శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్, గుంటూరు వారి సమర్పణలో రామకృష్ణ బొమ్మిడి రచన, దర్శకత్వంలో వెంకట రమణ సంగీతంలో రూపొందిన ఈ తరమెల్లిపో తున్నదో సాంఘిక నాటక ప్రదర్శనను రవీంద్ర భారతిలో ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా బి. రామకృష్ణ, డా. శ్రీజ, నాగరాణి, జనార్దనవర్మ, పి.నాగేశ్వరరావు నటించిన పాత్రల్లో మానవ రక్తసంబంధ అనుబంధాల తరం మారిపోతోందని ఆవేదన వ్యక్తపరుస్తూ.. తండ్రి సంపాదించిన ఆస్తులు, అంతస్తులు పంచుకునే విషయంలో కొంతమంది అన్నదమ్ములు, కుటుంబీకులు జీవితాంతం ఒకరినొకరు పలకరించుకోని దుస్థితి, ఇళ్లల్లో వేడుకలకు తోడబుట్టినోళ్లని పిలవరిని... ఇదేనా ఒక గర్భాన పుట్టినవారి బంధం, రక్తసంబంధం?. అలనాటి నుండి వస్తున్న ఆ తరమెల్లిపోతుందో అని చెప్పినా వినని సమాజానికి రానున్న తరాల సంగతేంటని హెచ్చరిస్తూ కుటుంబ వ్యవస్థకు అద్దంపడుతుంది తరమెల్లిపోతున్నదో నాటకం. మరణం వరకు అందరూ బ్రతుకుతారు కానీ మరణం తర్వాత కూడా బ్రతికేవాడే నిజమైన మనిషి.. తోడునీడగా ఉంటేనే బలం తోబుట్టువు పుట్టుక. ఇది తెలియనివాడికి ఆస్తులు, అంతస్తులు ఎన్నివున్నా జీవితాంతం ఒంటరినేనని నొక్కివక్కాణిస్తుందని తెలియజేసిన నాటక ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.



## ఇస్రో ఎల్‌వీఎం3 ఎం6 బ్లూబర్డ్ ఉపగ్రహ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన లోటస్ ల్యాప్ పాఠశాల విద్యార్థులు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 9వ, 10వ తరగతుల 45 మంది విద్యార్థులు, భారతదేశపు తొలి అతిభారీ వాణిజ్య సమాచార ఉపగ్రహమైన ఎల్‌వీఎం3 ఎం6 బ్లూబర్డ్ ప్రయోగాన్ని శ్రీహరికోటలోని ఇస్రోకు చెందిన సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ప్రత్యక్షంగా వీక్షించి అరుదైన అనుభవాన్ని పొందారు. దేశ అంతరిక్ష చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిన ఈ ప్రయోగం విద్యార్థుల్లో అపార ఉత్సాహాన్ని నింపింది. ఈ విద్యా పర్యటనను సాథీ (స్వీయ అంచనా పరీక్షలు మరియు ప్రవేశ పరీక్షలకు సహాయం) కార్యక్రమం ఆధ్వర్యంలో హైదరాబాద్ సాథీ కేంద్రం సమర్థవంతంగా నిర్వహించింది. విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఐఐటీ కాన్పూర్ సహకారంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు స్వయంగా నేర్చుకునే విధానంతో కూడిన ఇంటరాక్టివ్ అభ్యాస వేదికను అందిస్తోంది. తెలంగాణలోని విద్యార్థులకు ప్రత్యక్ష మార్గనిర్దేశం అందిస్తూ హైదరాబాద్ సాథీ కేంద్రం కీలకంగా పని చేస్తోంది.అంతరిక్ష శాస్త్రం, సాంకేతిక రంగాల్లో పుస్తకాలకే పరిమితం కాకుండా వాస్తవ అనుభవం అందించాలనే లక్ష్యంతో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. సుమారు 6,100 కిలోగ్రాముల బరువున్న బ్లూబర్డ్ బ్లాక్ 2 ఉపగ్రహాన్ని భూమికి సమీప కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఇది ఎల్‌వీఎం3 వాహక రాకెట్ ద్వారా ప్రయోగించిన అత్యంత భారమైన ఉపగ్రహంగా గుర్తింపు పొందింది.ఈ ఉపగ్రహం ద్వారా ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు నేరుగా వేగవంతమైన సెల్యులార్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందనున్నాయి. ఈ ప్రయోగం ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ మరియు అమెరికాకు చెందిన ఏఎస్‌టి స్పేస్‌మొబైల్ సంస్థల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా చేపట్టిన మిషన్‌గా అధికారులు తెలిపారు. ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన అనంతరం విద్యార్థులు అపార ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఇది మా జీవితంలో మరచిపోలేని అనుభవం. ఇక్కడ మేము అనుభవం ద్వారా నేర్చుకున్నాం," అని చెప్పారు. అనంతరం వారు ఇస్రో అంతరిక్ష మ్యూజియాన్ని సందర్శించి, శాస్త్రవేత్తలతో పరస్పర చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సాథీ బృందం మాట్లాడుతూ, నాణ్యమైన విద్య ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్తును నిర్మించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసింది.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్'లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రేమా, క్షమా, త్యాగాలకు ప్రతీక ఏసుక్రీస్తు అని ఆయన సందేశాలను స్మరించుకుంటూ క్రైస్తవులు ఆనంద ఉత్సాహాలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. క్రీస్తు జన్మదినాన్ని స్తుతిస్తూ ప్రార్థనలు, కీర్తనలు, బైబిల్ పాటిస్తూ పెద్దలు, చిన్నారులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, యువజన నాయకుడు బషీర్, రాజు, స్థానిక నాయకులు, పాస్టర్లు, క్రైస్తవ మహిళలు, చిన్నారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, యేసుక్రీస్తు బోధనలు స్మరించుకుంటూ శాంతి, ప్రేమ, సోదరభావం సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలను జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి,విజేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, డా.శ్రీహరి, మందుల వరలక్ష్మి, మోహన్ ,కొండల్ రెడ్డి, వేణుగోపాల్, చేర్యాల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ లు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సెయింట్ ఆంథోని పాఠశాలలో విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సోమవారం సెయింట్ ఆంథనీ'స్ హై స్కూల్, సదాశివపేట ప్రీ-ప్రైమరీ విభాగంలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (%బాజ%) కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తాము నేర్చుకున్న విద్యా నైపుణ్యాలు, కాన్సెప్ట్స్ మరియు కార్యకలాపాలను తల్లిదండ్రుల ముందే ఆత్మవిశ్వాసంతో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లల సర్వతోముఖాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు%-%తల్లిదండ్రుల మధ్య సుస్థిరమైన సంబంధం అవసరమని అన్నారు. పాఠశాల మరియు తల్లిదండ్రులు కలిసి పనిచేసినప్పుడే పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు విలువలు పెంపొందుతాయని ఆయన వివరించారు. పిల్లల అభ్యాస ప్రగతిని ప్రత్యక్షంగా చూసిన తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారుల మాట్లాడే నైపుణ్యం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు%-%పాఠశాల మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్‌కి, ఉపాధ్యాయులకు మరియు విలువైన సమయాన్ని కేటాయించి హాజరైన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

# రాయికోడ్ మందిరంలో క్రిస్మస్ వేడుకలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో గల మందిరంలో గురువారం నాడు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్, రాజారావు మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రిస్టమస్ అనేది ఏసుప్రభు జన్మదినము గా భావిస్తాము ఏసుప్రభు అంటే లోకరక్షకుడుగా కొనియాడారు ప్రపంచంలోనే ఒక గొప్ప దినముగా నేడు భావించవచ్చు అన్నారు. ఏసుప్రభు కరుణామయుడు దయామయుడు అని అన్నారు. ఏసుప్రభు అంటే మతం కాదు మార్గం అని కొనియాడారు ఆయన మార్గంలో అందరూ ప్రయాణించాలని తెలిపారు. క్రిస్టమస్ అనేది ప్రపంచంలోనే గొప్ప పండగగా భావించారు. ఏసుప్రభు ఒక పశువుల పాకలో జన్మించారని అది కేవలం మానవాళి నిమిత్తమే అని అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ , సంగమేశ్వర్ పాటిల్, రాజు గౌడ్, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని చిమ్నాపూర్ లో గల హొసన్నా మందిరంలో గురువారం నాడు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దైవజనులు పాస్టర్, అభిషేక్, మరియు డేవిడ్ పాస్టర్ గార్లు మాట్లాడుతూ క్రిస్టమస్ అనేది ఏసుప్రభు జన్మదినము గా భావిస్తాము ఏసుప్రభు అంటే లోకరక్షకుడుగా కొనియాడారు ప్రపంచంలోనే ఒక గొప్ప దినముగా నేడు భావించవచ్చు అన్నారు. ఏసుప్రభు కరుణామయుడు దయామయుడు అని అన్నారు. ఏసుప్రభు అంటే మతం కాదు మార్గం అని కొనియాడారు ఆయన మార్గంలో అందరూ ప్రయాణించాలని తెలిపారు. క్రిస్టమస్ అనేది ప్రపంచంలోనే గొప్ప పండగగా భావించారు. ఏసుప్రభు ఒక పశువుల పాకలో జన్మించారని అది కేవలం మానవాళి నిమిత్తమే అని అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# నుతన సర్పంచ్ కు అభినందించి సన్మానించిన రాజు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రేండో విడత నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా మండలంలోని మాటూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మక్సుద్ గారిని బుధవారం నాడు నాయకులు రాయికోడ్ గ్రామ రాజు మరియు ఇసుఫ్ పూర్ గ్రామ శేఖర్ శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు సర్పంచ్ గా మక్సుద్ ఎన్నికైనా సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పధం తో ఉంటారని అభిప్రాయపడ్డారు.